

కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 18, ఆగస్టు 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

## గెలుపే లక్ష్యంగా అగ్రనేతల
# కార్యాచరణ

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు విజయఢంకా మోగించడమే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తాం..
- పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో జిల్లా అగ్రనేతలు..

మద్దెల సృజన్ కాంత్, కెరటం న్యూస్ హైదరాబాద్ బ్యూరో

ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో బిఆర్ఎస్ ప్రభుత్వం యొక్క సంక్షేమ పాలన యొక్క కనువిప్పుతో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అనుచరుల వికెట్‌లు ఒక్కొక్కటిగా అవుట్ చేస్తామనీ, త్వరలోనే ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ చేరికలు ఉంటాయని బీఆర్ఎస్ నేతలు అన్నారు. కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి జిల్లా అగ్రనేతలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ప్రభుత్వ విప్ భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు, ఎంపీ మాలోతు కవిత, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ యువ నేత కేటీఆర్ పార్టీ కండువాను కప్పి తెల్లం వెంకట్రావ్‌ని, వారి ప్రధాన






## జేఎన్టీయూ కాలేజీ పేరుతో
# రూ.200కోట్ల అవినీతి

- ఖమ్మం నియోజకవర్గంలో యదేచ్ఛగా మట్టి దందా
- 30 ఎకరాల్లో గుట్టను తవ్వి పాలేరులో జేఎన్టీయూ కాలేజీకి అనుమతులా..?
- ఖమ్మం నుండి పాలేరుకు తరలిపోయిన కాలేజీ గురించి మంత్రి పువ్వాడ సమాధానం చెప్పాలి
- సరైన సమాధానం ఇవ్వకుంటే రఘునాథపాలెం గుట్టను పరిశీలిస్తాం..విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తాం..
- విలేకరుల సమావేశంలో ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ ధ్వజం

2 లో




అధునాతన ప్లాస్టిక్ సర్జరీలకు కేరాఫ్



# శ్రీ అభయ హాస్పిటల్స్



ప్లాస్టిక్, కాస్మోటిక్ సర్జన్ డా.తనూజ అత్యుత్తమ వైద్య సేవలు
అన్ని రకాల ప్లాస్టిక్ సర్జరీల్లో ప్రతిభాశీలి


3 లో

# గెలుపే లక్ష్యంగా అగ్రనేతల కార్యాచరణ



(మొదటిపేజీ తరువాయి..)

వెంకట్రావ్‌ని, వారి ప్రధాన అనుచరులను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ విజయ డంకాను మోగించేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించబోతున్నట్లు కేటీఆర్ కి ఇప్పటికే అగ్ర నాయకులు స్పష్టం చేశారు. అందులో భాగంగానే పొంగులేటి వర్గీయులుగా పార్టీకి దూరమైన నాయకులను తిరిగి సొంతగూటికి చేర్చేందుకు ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, ప్రభుత్వ విప్ భద్రాద్రి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు సమయుక్తంగా అగ్రనేతలతో భవిష్యత్తు చేరికలపై కూలంకషంగా చర్చలు జరిపినట్టు వారు తెలిపారు.





## ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తిచేయాలి

### కలెక్టర్ వీపీ గౌతమ్ ఆదేశం

**ఎస్కే.ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి**



ప్రభుత్వ ప్రధాన కార్యక్రమ లక్ష్యాలను నిర్దేశిత సమయంలో సాధించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో ఆసరా పింఛన్లు, హరితహారం, జి.ఓ.59, గృహలక్ష్మీ, బి.సి, మైనారిటీలకు ఆర్థిక చేయూత పథకాల పురోగతిపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ నెల 26న చేపట్టనున్న మాస్ హారితహారం కార్యక్రమంలో భాగంగా తెలంగాణాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో జిల్లాకు కేటాయించిన లక్ష్య సాధనకు కార్యచరణ చేపట్టాలన్నారు. గృహలక్ష్మీ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి అర్హుల జాబితాను రూపొందించాలన్నారు. జి.ఓ 59 లో ఆమోదించిన దరఖాస్తులన్నింటికి డిమాండ్ జారీచేసి, డిమాండ్‌లకు సంబంధించిన వసూళ్ల వేగవంతం చేయాలన్నారు. బి.సి, మైనారిటీలకు ఆర్థిక చేయూత పథకాన్ని అమలుకు కార్యచరణ చేయాలన్నారు. ఆసర పింఛన్లలో స్పౌస్, డెత్ కేసులకు సంబంధించి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. రెండవ విడత గొర్రెల పంపిణీ క్రింద మంజూరైన యూనిట్ల సేకరణ వేగవం తం చేసి లబ్ధిదారులకు అందజేయాల న్నారు. కారుణ్య నియామకాల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేసి జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హత ప్రకారం భర్తీకి చర్యలు తీసుకోవాలన్నారు. సాంఘీక సంక్షేమ ఇంటి స్థలాల పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలని, నోటరైజ్డ్ డాక్యుమెంట్ల క్రమబద్ధీకరణకు అందిన దరఖాస్తుల పరిశీల న త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పి సిఇఓ వి.వి.అప్పారావు, సి.పి.ఓ. శ్రీనివాస్, ఖమ్మం ఆర్.డి.ఓ. జి.గణేష్, ఎస్‌డిసి రాజేశ్వరి, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి జ్యోతి, మైనారిటీ సంక్షేమ అధికారి ఎం.ఏ. మహమూది, సాంఘీక సంక్షేమ అధికారి సత్యనారాయణ, డి.ఆర్.డి.ఏ. ఏ.పి.డిలు శిరీష, జయశ్రీ, రేవతి, కలెక్టరేట్ ఏ.ఓ. ఆరుణ, సూపరింటెండెంట్ మదన్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కాలేజీ పేరుతో రూ.200కోట్ల అవినీతి

**ఖమ్మం బ్యూరో, ఆగస్టు17, కెరటం న్యూస్**

ఖమ్మం నియోజకవర్గంలో అభివృద్ధి పేరుతో అవినీతి, అరాచకం రాజ్యమేలుతోందని కాంగ్రెస్ పార్టీ మొదటి నుండి చెపుతున్నట్టుగానే ఇటీవల జేఎన్టీయూ కాలేజీ వస్తుందన్న ప్రచారంతో రఘునాథపాలెం మండలంలో సుమారు 30 ఎకరాల్లో గుట్టను తవ్వి రూ.200 కోట్ల విలువైన మట్టిని అమ్ముకున్నారని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మమ్మద్ జావేద్ ధ్వజమెత్తారు. గుట్టను తవ్వి, మట్టిని తరలించిన తరువాత జెఎన్టీయూ కాలేజీ పాలేరు నియోజకవర్గానికి తరలిపోయిందని ప్రకటించడం పూర్తిగా మోసపూరితమైన విధానమని జావేద్ విమర్శించారు. గురువారం ఖమ్మంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మహ్మద్ జావేద్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఖమ్మం నియోజక వర్గంలో అవినీతి జరుగుతుందని మేము మొదటినుంచి చెప్తున్న అక్షరసత్యమైందని జావేద్ పునరుద్ఘాటించారు. ప్రధానంగా రఘునాథపాలెంలోని జింకల తాండలో ఏర్పాటు చేస్తామన్న జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ ఎటు పోయిందని ప్రశ్నించారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజీ వస్తుందన్న ఆశ చూపి 30 ఎకరాల్లో ఉన్న గుట్టని తవ్వి కోట్లాది రూపాయల విలువైన మట్టిని అమ్ముకున్నారని ధ్వజమెత్తారు. 30 ఎకరాల్లో గుట్ట తవ్వి మట్టి అమ్మిన పైసలు ఎటు పోయాయనీ, కాలేజీ పేరు చెప్పి అమ్ముకున్న మట్టికి వచ్చిన డబ్బెంత..? అది ఎవరి చేతుల్లో ఉంది.? అనే విషయాలు మంత్రి సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. గుట్ట మట్టి అంతా అమ్ముకున్న తరువాత ఖమ్మం నియోజకవర్గానికి కాలేజీ రావడం లేదని ప్రభుత్వం ప్రకటించడం బట్టి ఇదంతా ఒక పథకం ప్రకారమే మట్టి దోపిడీకి పాల్పడ్డట్టు అర్దమౌతోందని మహ్మద్ జావేద్ అభిప్రాయపడ్డారు. ఇక్కడ ఏర్పాటు చేస్తాం అన్న ఇంజనీరింగ్ కాలేజీ పాలేరు నియోజకవర్గానికి ఎట్ల పోయిందో మంత్రి సమాధానం చెప్పాలన్నారు. మంత్రి సమాధానం చెప్పని ఎడల కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన కమిటి అధ్యర్యంలో కాలేజీకి కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిరసన వ్యక్తం చేస్తామన్నారు. అవసరమైతే విద్యార్థులతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. బీఆర్ఎస్ నేతలు జేఎన్టీయూ కాలేజీ అనుమతులపై ప్రజలకు వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. ఖమ్మం జిల్లాకు జేఎన్టీయూ కాలేజీలు రెండా, ఒకటా..? ఒకటయితే గుట్ట మట్టిని తరలించిన దగ్గర ఎందుకు నిర్మాణం చేయడంలేదో వివరించాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రం వస్తే నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు వస్తాయని చెప్పి, తెలంగాణ వనరులు మనకే వస్తాయని చెప్పి, తీరా బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వనరుల దోపిడీకి తెరలేపిందని గుర్తుచేశారు. నాడు కాంగ్రెస్ హయాంలో 27 ఇంజనీరింగ్ కాలేజీలు ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు, తప్పుదు విధానాలతో నేడు కేవలం ఏడు కాలేజీలు మాత్రమే మిగిలి ఉన్నాయని అన్నారు. ముఖ్యంగా ఖమ్మం నియోజకవర్గంలో అవినీతి, అరాచకం రాజ్యమేలుతోందన్నారు. రెండు రోజుల్లో మంత్రి పువ్వాడ సమాధానం ఇవ్వకుంటే ఆందోళనకు దిగేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ జావేద్ హెచ్చరించారు. విలేకరుల సమావేశంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, ఖమ్మం నగర 2వ డివిజన్ కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు, 49వ డివిజన్ కార్పొరేటర్ దుద్దుకూరి వెంకటేశ్వర్లు, 8వ డివిజన్ కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, జిల్లా మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షులు ముజాహిద్ హుస్సేన్, సేవాదళ్ నగర అధ్యక్షులు గౌస్, రాష్ట్ర మైనారిటీ జనరల్ సెక్రెటరీ రబ్బాని, తదితరులు పాల్గొన్నారు.

వనం నాగయ్య, కెరటం న్యూస్

**కాస్మోటిక్ సర్జరీ** చేయించుకునేందుకు గాను కంగారు పడుతూ హైదరాబాద్‌కు పరుగులు పెట్టాల్సిన పనిలేదు.. బర్న్, బర్న్ కాంటాక్చుర్స్, బర్న్ సర్జరీల కోసం ఆధునిక వైద్యం ఖమ్మంలో లేదని ఇక నుండి భయపడాల్సిన పనిలేదు. బ్రెస్ట్ సర్జరీ, మేల్ బ్రెస్ట్ (గైనకోమాస్టియా), లైపోసక్షన్ సర్జరీల కోసం టెన్షన్ పడాల్సిన పని అంతకన్నా లేదు, రీకనస్ట్రక్టివ్ సర్జరీలకు హైదరాబాద్ లాంటి పెద్ద నగరాలకు పయనం కావాల్సిన అవసరం అసలే లేదు. ఎందుకంటే ఇలాంటి మరెన్నో ప్లాస్టిక్ సర్జరీలు ఇప్పుడు ఖమ్మంలోని శ్రీ అభయ హాస్పిటల్‌లో అందుబాటులోకి వచ్చాయి. హైఅడ్వాన్స్‌డ్ ప్లాస్టిక్ సర్జరీలు సైతం ఇకనుండి శ్రీఅభయ హాస్పిటల్‌లో నిర్విగ్నంగా పూర్తిచేయనున్నామని శ్రీ అభయ హాస్పిటల్ యాజమాన్యం గురువారం తెలిపింది. హైదరాబాద్ పంజాగుట్ట నిమ్స్‌లో ప్లాస్టిక్ సర్జరీలో విశేష సేవలు అందించి, అపార అనుభవంతో శ్రీ అభయ హాస్పిటల్‌లో సేవలు అందించేందుకు గాను డా.తనూజ కొండపల్లి, ఎంఎస్, ఎంసీహెచ్ తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నారని తెలిపారు. మానని గాయాలకు స్కిన్ గ్రాఫ్టింగ్, విరిగిన ముఖం, దవడ, ఎముకల సర్జరీ, ఆబ్డామినో ప్లాస్టి, హెర్నియా సర్జరీ, స్కార్ రివిజన్ (మచ్చ సరిచేయుట), కిలాయిడ్, హైపర్ ట్రోపిక్, స్కార్ చికిత్స, ఫ్యాట్ గ్రాఫ్టింగ్, బుగ్గమీద సొట్ట, మొహం మీద దెబ్బలు, డయాబెటిక్ ఫుట్ కేర్, తెగిన చేతికి గాయాలకు చికిత్స, చర్మం మీద గడ్డలకు చికిత్సలు అందించేందు కు డా.తనూజ ఇకనుండి నిత్యం ఖమ్మం, భద్రాద్రిజిల్లాతో పాటు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోని చుట్టుపక్కల జిల్లాల ప్రజలకు తక్కువ ఖర్చుతో ఆధునాతన ప్లాస్టిక్ సర్జరీలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు.



# అధునాతన ప్లాస్టిక్ సర్జరీలకు కేరాఫ్

# శ్రీ అభయ హాస్పిటల్స్



## ప్లాస్టిక్, కాస్మోటిక్ సర్జన్ డా.తనూజ అత్యుత్తమ వైద్య సేవలు

## అన్ని రకాల ప్లాస్టిక్ సర్జరీల్లో ప్రతిభాశీలి





### అన్ని రకాల ప్లాస్టిక్ సర్జరీలకు కేరాఫ్ శ్రీ అభయ హాస్పిటల్..

ప్రకృతి అంటేనే అందానికి చిహ్నం.. అలాంటి అందమైన ప్రకృతిలో మనం కూడా అందంగా కనబడాలని ఆశపడుతుంటాం. కానీ ఒక్కోసారి అనుకోకుండా జరిగే ప్రమాదాలు, పుట్టుకతో వచ్చే శరీర లోపాలతో మనిషి ముఖం, శరీర భాగాలు అందవిహీనంగా కనిపిస్తూ ఉంటాయి. కాలిన గాయాలైనపుడు ఒంటిపై చర్మం కూడా బాగా కాలిపోతుంది. యాసిడ్ లాంటి రసాయనాలు మీద పడ్డప్పుడు పుండ్లు మొండిగా మారిపోయి మానకుండా ఉన్నప్పుడు ఇన్‌ఫెక్షన్లు సోకినపుడు అవి ఉన్నంత మేరకు చర్మం దెబ్బతిని పోతుందని డా.తనూజ తెలిపారు. ఇలాంటప్పుడు చర్మం దెబ్బతిన్న ప్రాంతంలో తిరిగి కొత్త చర్మాన్ని పుట్టుకొచ్చేందుకు వీలుగా వైద్యులు ప్లాస్టిక్ సర్జరీలు చెయ్యాల్సి ఉంటుందని ఆమె వెల్లడిరచారు. ఇవి రెండు రకాలు ఒకటి కాస్మోటిక్ ప్లాస్టిక్ సర్జరీ, రెండోది రికనస్ట్రక్టివ్ ప్లాస్టిక్ సర్జరీగా వైద్య పరిభాషలో చెప్పుకుంటామని ఆమె సూచించారు. ఇప్పుడు ఇవన్నీ ఖమ్మంలోని శ్రీ అభయ హాస్పిటల్‌లో అందుబాటులోకి తెచ్చామన్నారు.

### అందుబాటులో అన్ని రకాల ప్లాస్టిక్ సర్జరీలు: డా.తనూజ (ఎంఎస్, ఎంసీహెచ్, ప్లాస్టిక్ సర్జరీ వైద్య నిపుణులు)

ప్రధానంగా రెండు రకాల ప్లాస్టిక్ సర్జరీలు ఉంటాయని డా.తనూజ కెరటం న్యూస్‌కు తెలిపారు. అందులో ఒకటి కాస్మోటిక్ సర్జరీ, రెండోది రీకనస్ట్రక్టివ్ సర్జరీ. పుట్టుకతో ఉండే లోపాలను సవరించడం ఉదాహరణకు ముక్కు సరిగా లేకపోతే అందంగా సరిచేయడం, బట్టతలకు వెంట్రుకలు అమర్చడం, లైఫోసెక్షన్ ద్వారా అన్‌వాంటెడ్ ఫ్యాట్‌ను తగ్గించడం, అందంగా శరీరాకృతిని తయారు చేయడం. మహిళల్లో బ్రెస్ట్ తక్కువగా ఉండటం, అతిపెద్దగా ఉండటం, రోడ్డు ప్రమాదాల్లో శరీర భాగాలు చిద్రమై పోయినపుడు ఆర్థోపెడిక్ సర్జరీలు పూర్తయిన తరువాత శరీర భాగాల నిర్మాణాలను పునర్‌నిర్మించడం, తదితర కీలకమైన విభాగాలను ఇప్పుడు ఖమ్మంలోని శ్రీ అభయ హాస్పిటల్‌లో అందుబాటులోకి తీసుకొచ్చామని డా.తనూజ స్పష్టం చేశారు. కాస్మోటిక్ సర్జరీ..ముఖం, శరీరం, అందంగా ఉండేటట్టు చెయ్యడానికి ఈ సర్జరీని ఉపయోగిస్తారు. బర్నర్ సర్జరీ... ఇది ప్రధానంగా రెండు రకాలుగా ఉంటుంది. ఒకటి కాలిన వెంటనే సర్జరీ చెయ్యడం, తరువాత అందవికారంగా కనిపించే చర్మాన్ని, అవయవాలను సరిచేయడం, క్రీనియో ఫేసియల్ సర్జరీ..దీని ద్వారా ముఖంలోని కొన్ని భాగాలను పునర్నిర్మాణం చేస్తారు. పుట్టుకతో వచ్చే ముఖానికి సంబంధించిన లోపాలను సరిచేయడం. ఆధునిక వైద్య పద్ధతులను అనుసరించి, అనుకోకుండా జరిగిన ప్రమాదాల్లో తెగిపడిన చేతివేళ్లు, చేతులు, శరీర భాగాలను వైద్య విధానం ద్వారా నరాలు, రక్తనాళాలు, సూక్ష్మమైన భాగాలను పరిశీలించి సర్జరీ చేస్తారు దీనినే మైక్రో సర్జరీ అంటారు. ఇవన్నీ ఇప్పుడు ఖమ్మంలో అందుబాటులో ఉన్నాయని ఆమె తెలిపారు.



# నూతన ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన

- 19న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 5కె రన్
- కలెక్టర్ వి.పి.గౌతమ్

ఎస్ కే ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి



నూతన ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. గురువారం నూతన కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో స్వీప్ కార్యక్రమంలో భాగంగా చేపట్టబోయే 5కె రన్ నిర్వహణపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రాముఖ్యత, ఓటు హక్కు వినియోగంపై ఓటర్లలో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలని స్వీప్ కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నెల 19న జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో 5కె రన్ నిర్వహించనున్నట్లు, ఇట్టి రన్ ను నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే భావనతో చేపడుతున్నట్లు ఆయన అన్నారు. యువ ఓటర్లు, నూతన ఓటర్లను ఎక్కువ సంఖ్యలో ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు అందరూ పాల్గొనేలా చూడాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, మెప్మా సంఘాలు పాల్గొనేలా కార్యాచరణ చేయాలన్నారు. 5కె రన్ లో కేవలం రన్ నే కాకుండా ఓటర్లలో అవగాహన, స్వేచ్ఛగా, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుంగా ఓటు వేసేలా చైతన్య పరచాలన్నారు. ఓటరుగా నమోదు ఉన్నది, పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉన్నది తదితర వివరాలు తెలుసుకోవడానికి యాప్ డౌన్లోడ్ పై అవగాహన చేయాలన్నారు. ఓటు హక్కు పై కరపత్రాలు ముద్రించి పంపిణీ చేయాలన్నారు. 5కె రన్ ప్రారంభం, ముగింపు ప్రదేశాల్లో మొబైల్ డిమాన్ స్ట్రేషన్ వాహనాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. సమీక్ష లో పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్ మాట్లాడుతూ, ఒక్క చూపులో అర్థం అయ్యేలా కరపత్రాల రూపకల్పన చేయాలని, 5కె రన్ చేపట్టే ప్రాంతం, చుట్టుప్రక్కల పంపిణీ చేయాలని, 5కె రన్ లో భాగస్వామ్యం అయ్యేవారికంటే 10 రేట్లు ఆయా ప్రదేశాల్లో ఉన్నవారికి అవగాహన కలిగేలా చూడాలన్నారు. ఇంటర్, ఇంజనీరింగ్ కళాశాలల, సైక్లింగ్, వాకర్, స్పోర్ట్స్ అసోసియేషన్ల సభ్యులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారి కె. సత్యనారా యణ, జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఎస్బి ఏసీపీ ప్రసన్న కుమార్, కలెక్టరేట్ ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, ఆర్సీవోలు, అధికారులు పాల్గొన్నారు.

## సంపత్ చిత్రానికి
# అంతర్జాతీయ బహుమతి
## నేడు విజయవాడలో అవార్డు స్వీకరణ



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్‌కు అంతర్జాతీయ స్థాయిలో అమెరికాకు చెందిన ఐసీఎస్ సంస్థ ఫోటోగ్రఫీలో మాస్టర్స్‌ని ప్రధానం చేసింది. సంపత్ కుమార్ ఉత్తరప్రదేశ్ కుంభమేళాలో తీసిన నాగసాధువులు, అఘోరాల ఫోటోలకు సంబంధించి సంపత్ తీసిన చిత్రాలకు అంతర్జాతీయ అవార్డును ఐసీఎస్ సంస్థ ప్రకటించింది. భారతదేశం నుంచి ఫోటోగ్రఫీలో మాస్టర్స్ అందుకున్న అతి కొద్ది మందిలో ఖమ్మం జిల్లాకు చెందిన సంపత్ కుమార్ కూడా ఒకరు కావడం గర్వకారణం. అంతర్జాతీయ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 18వ తేదీ విజయవాడలో జరుగు ఓ కార్యక్రమంలో సంపత్ కుమార్ కు ఈ అవార్డు బహూకరించనున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫోటోగ్రఫీ కౌన్సిల్ మరియు ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 184వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు విజయవాడ బాలోత్సవ్ భవన్ లో శుక్రవారం జరుగనున్నాయి.

### అంతర్జాతీయ అవార్డ్ అందుకోవటం సంతోషంగా ఉంది: సంపత్ కుమార్

**గతంలో నాకు రెండు జాతీయ అంతర్జాతీయ అవార్డులు కూడా అందుకున్నాను.. ఫోటోగ్రఫీలో నా ప్రతిభను గుర్తించి గతంలో నాకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు అవార్డులు ప్రకటించాయి. నాకు అంతర్జాతీయ అవార్డు రావడం సంతోషంగా ఉంది.**

## సంపత్ చిత్రానికి జాతీయ అవార్డు





ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

77వ స్వతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ తీసిన చిత్రానికి జాతీయ స్థాయి అవార్డు దక్కింది. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రఫీలో జాతీయస్థాయి ప్రతిభా పోటీలు నిర్వహించారు. సంపత్ తీసిన 'లవ్ నేషన్- లవ్ పీపుల్ ' చిత్రానికి జాతీయస్థాయి అవార్డు లభించింది. గతంలో సంపత్ కుమార్ ఫోటోగ్రఫీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, తెలంగాణ గవర్నర్ తమిళసై, ముఖ్యమంత్రి కేసీఆర్, అవిభాజ్య ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు కేటీఆర్, పువ్వాడ అజయ్ కుమార్ చేతుల మీదుగా పలు జాతీయ, రాష్ట్ర ప్రతిభా పురస్కారాలు అందుకున్నారు. ఫోటోగ్రఫీ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈనెల 18న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని విజయవాడలో నిర్వహిం చనున్న కార్యక్రమంలో సంపత్ కుమార్ కు ప్రముఖులు ఈ అవార్డును బహుకరించనున్నారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ ను పలువురు అభినందించారు.

## ప్రాణాలు కాపాడిన వారికి
# కృతజ్ఞత తెలిపిన వీదివ్యాపారి

### మీరు లేకుంటే నేను బ్రతికే వాడిని కాదంటూ కన్నీరు పెట్టుకున్న బాధితుడు

ఖమ్మం రూరల్, కెరటం న్యూస్

గత సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి గాయపడి నిస్సహాయ స్థితిలో ఉన్నాడు. అంతా దిక్కులు చూస్తున్నారు తప్ప కాపాడాలనే ఆలోచన మాత్రం చేయడం లేదు. అదే సమయంలో అటువైపుగా వెళుతున్న తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ యువజన నాయకుడు శ్రీరామ్ రెడ్డి చరణ్ రెడ్డి తక్షణమే స్పందించి అంబులెన్స్ కు సమాచారం అందించి ఆ వ్యక్తి ప్రాణాలను కాపాడాడు. ఆ సమయంలో శ్రీ రామ్ రెడ్డిచరణ్ రెడ్డి పక్కన తన అనుచరులు కూడా ఉన్నారు. ఈ క్రమంలో గురువారం ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం కోలుకున్న వీధి వ్యాపారి తన వ్యాపారంలో నిమగ్నమై ఉండగా తనను కాపాడిన పాలేరు నియోజకవర్గ కాంగ్రెస్ యువజన నాయకులు సురేష్ నాయక్,మేకల నరేందర్ ,జలగం నగర్ కాంగ్రెస్ నాయకులు,పెద్ద తండా బానోత్ శివ నాయక్ అటువైపుగా వెళుతుండటంతో చూసి గుర్తించిన వ్యాపారి పరుగు ,పరుగున వారి వద్దకు వెళ్లి అయ్యా మీరు ఆరోజు చేసిన సహాయం ఈరోజు నన్ను ప్రాణాలతో ఉంచిందని, నేను నా కుటుంబం ,మీకు , ఆ సార్ కు రుణపడి ఉంటామని, ఒకసారి ఆ సార్ కి ఫోన్ చేస్తే మాట్లాడుతామని తెలపడంతో స్పందించిన అనుచరులు శ్రీరామ్ రెడ్డి చరణ్ రెడ్డికి ఫోన్ కలిపి సదరు వ్యక్తికి అందించారు.మీరు చేసిన సహాయాన్ని జీవితంలో మరువనని,నా కుటుంబం మీకు రుణపడి ఉంటుందని కన్నీరు పెట్టు కున్నాడు. ఈ రోజుల్లో కూడా మీలాంటి మంచి మనుషులు ఉండబట్టే నా లాంటి పేదలు బ్రతికి ఉన్నారని, మీరు నిండు నూరేళ్ళూ చల్లగా ఉండాలని దీవించారు.ఈ సందర్బంగా రామ్ రెడ్డి చరణ్ రెడ్డి అతనికి సురేష్ నాయక్ ద్వారా ఆర్థిక సాయం అందించి,త్వరలోనే మీ కుటుంబాన్ని కలుస్తారని తెలిపారు.



# కలెక్టర్‌ని కలిసిన జడ్పీ చైర్మన్

- మధిర నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన పెండింగ్ సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై కలెక్టర్‌తో చర్చ





**ఎస్ కే ఖలీల్ పాషా, కెరటం న్యూస్ ప్రతినిధి**

కమల్ రాజు ఆధ్వర్యంలో కలెక్టర్ గారిని పలు అంశాలపై కలసిన ఎర్రుపాలెం, ముదిగొండ మండలాలకు చెందిన పలువురు గురువారం నాడు ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ ని కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ నందు ఖమ్మం జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు కలిశారు అందులో భాగంగా మధిర నియోజకవర్గ పరిధిలోని మండలాల్లో ఉన్న పలు పెండింగ్ సమస్యలు, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పై కలెక్టర్ తో ఆయన చర్చించారు అలానే ఎర్రుపాలెం మండలం జమలాపురం గ్రామంలో ఇటీవల దాదాపుగా 120 కుటుంబాల హరిజన, గిరిజనులకు సాగు భూమి పట్టాదారు పాసు పుస్తకాలు అందించిన విషయం విదితమే కాగా గురువారం కమల్ రాజు గారి ఆధ్వర్యంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు పంబి సాంబశివరావు, జమలాపురం గ్రామ సర్పంచ్ మూల్పూరి స్వప్న, ఎంపీటీసీ శైలజ, సొసైటీ చైర్మన్ మూల్పూరి శ్రీనివాసరావు సహా పలువురు లబ్ధిదారులు కలసి కలెక్టర్ ని సన్మానించి పూల బొకే అందించి కృతజ్ఞతలు తెలిపారు అలానే మండలంలోని పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలను వారి దృష్టికి తీసుకెళ్లారు అలానే ముదిగొండ మండలం, వెంకటాపురం గ్రామంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ సహా మండలంలోని పలు గ్రామాల సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాల పై ముదిగొండ మండల నాయకులు లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ని కలిశారు. అలానే ఖమ్మం పోలీస్ కమిషనర్ విష్ణు వారియర్ గారిని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు గారు శాలువతో ఘనంగా సన్మానించారు.

## జర్నలిస్టు కృష్ణారావుకు ఎంపీ వద్దిరాజు నివాళి

**మద్దెల సృజన్ కుమార్, హైదరాబాద్ బ్యూరో**



ప్రముఖ జర్నలిస్టు సిహెచ్వీఎం కృష్ణారావు మృతి పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్ర సంతాపం వెలిబుచ్చారు.ఎంపీ రవిచంద్ర మంత్రి తన్నీరు హరీష్ రావు, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారిలతో కలిసి హైదరాబాద్ గోపన్నపల్లి జర్నలిస్టుల కాలనీలోని కృష్ణారావు నివాసానికి వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.ఆయన కుటుంబ సభ్యులకు రవిచంద్ర తన సానుభూతిని తెలిపారు.కృష్ణారావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## రుణమాఫీ నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయాలి: సిపిఐ(ఎం)

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

గత కొద్ది రోజుల క్రితం ప్రభుత్వ రైతులకందించిన రైతు రుణమాఫీ డబ్బులను బ్యాంకులు నేరుగా రైతు ఖాతాలోనే జమ చేయాలని సిపిఐ(ఎం) మండల కార్యదర్శి కె.వి.రామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. గత జూన్ జూలై మాసాలలో రైతులు తమ పంట రుణాలను తిరిగి రెన్యువల్ చేసుకున్నారని కొత్తగా రెన్యువల్ చేసుకున్న రుణాల పేరుతో బ్యాంకులు ప్రభుత్వం రైతులకు అందించిన మాఫీ డబ్బులను జమ చేసుకోవడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించిన లక్ష రూపాయల రుణమాఫీని బ్యాంకర్లు రైతులకు ఇవ్వకుండా ఈ ఏడాది జూన్ జూలైలో తీసుకున్న అప్పులకు జమ చేసుకోవడం రైతులను నిలువునా మోసం చేయడమే నన్నారు. మంగ్రాజుపల్లి సొసైటీలో చింతల చంద్రం అనే రైతుకి రూ. 53000 లు రుణమాఫీ వచ్చిందని, గత జూన్ నెలలో తన అప్పును బ్యాంకులో రెన్యువల్ చేసుకుని కొత్త రుణంగా మరో పదకొండు వేలకు పెంచి 64000 రూపాయలు తీసుకున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వ మాఫీ చేసిన 53000 రూపాయలు ఫోను మిగతా డబ్బు చెల్లించాలని, డబ్బు చెల్లించకపోతే రుణం పెంచటానికి సరిపడా భూమి చూపించాలని, బ్యాంకు సీఈవో అంటున్నారని వాపోయాడు. అదే గ్రామానికి చెందిన బొంత దుర్గయ్య, లక్ష్మి వంటి అనేకమంది రైతులకు బాకీలు జమ చేసుకొని తిరిగి మళ్ళీ రుణమిస్తామని చెప్పడం బ్యాంకులు చేస్తున్న దోపిడీకి మరో రూపమని విమర్శించారు. రైతులు తమ పంటలు వచ్చిన తర్వాత మాత్రమే అప్పులు చెల్లిస్తారని, రుణమాఫీ జమవల్ల వడ్డీకి వడ్డీ చెల్లించాల్సి వస్తుందన్నారు. అప్పు జమలు ఆపకపోతే రైతులను పెద్ద ఎత్తున సమీకరించి బ్యాంకుల ఎదుట ఆందోళనకు పూనుకుంటామని హెచ్చరించారు.



## ఎన్ఐటీ విద్యార్థికి జాతి రత్నాలు ఫ్రెండ్స్ రూ.65,000 ఆర్థిక సాయం

**ఖమ్మం టౌన్, ఆగష్టు 17, కెరటం న్యూస్**

గుజరాత్ లోని సూరత్ ఎన్ఐటిలో సీటు సాధించి ఫీజు చెల్లించడానికి ఆర్థికంగా సతమతమవుతున్న విద్యార్థి ఎన్. సాయికార్తీక్ కు ఖమ్మంలోని జాతి రత్నాలు ఫ్రెండ్స్ గ్రూప్ ఉదార స్వభావంతో అండగా నిలిచి రూ 65000 గురువారం ఆర్థిక సాయం చేశారు. ఎం వెంకటాయపాలెం గ్రామానికి చెందిన నంద్ర ఉపేంద్ర, రామారావు దంపతుల కుమారుడు సాయి కార్తీక్ కు జాతి రత్నాలు మిత్ర బృందం సాయి కార్తీక్ ను ఖమ్మంలో ఘనంగా సత్కరించి పెద్ద మనసుతో ఆర్థిక ప్రోత్సాహాన్ని అందించారు. చదువుల్లో ఉన్నతంగా ఎదగడానికి సాయి కార్తీక్ కు తమ జాతి రత్నాలు మిత్ర బృందం తరపున ఎన్ ఐ టి లో ఇంజనీరింగ్ విద్య చదివే నాలుగు సంవత్సరాల పాటు తమ మిత్ర బృందం ఈ ఆర్థిక సహాయాన్ని అందిస్తామని మిత్ర బృందం తరపున బిఆర్ఎస్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు చింత నిప్పు కృష్ణ చైతన్య తెలియజేశారు. గ్రూప్ సభ్యులు ఎం. వెంకటాయపాలెం గ్రామ మాజీ సర్పంచ్ తుమ్మల సురేష్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన విభాగ అధ్యక్షులు చింతనిప్పు కృష్ణచైతన్య, మందడపు సాయి వెంకట కృష్ణ,మద్ది కిషోర్ రెడ్డి, బోజెడ్ల దిలీప్, ప్రతపానేనీ సాయి వెంకట్,సామినేని చైతన్య, గుర్రం రాము,పునాటి.శ్రీను,నల్లమోతు రాకేష్, యెల్లంకి కృష్ణ మోహన్, రంజిత్ పాల్గొన్నారు.

# విజయలో 'ట్రాయ్' సదస్సు




**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

విజయ ఇంజనీరింగ్ కళాశాలలో ట్రాయ్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ వారిచే కన్స్యూమర్ అవుట్ రీచ్ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ట్రాయ్, విజయ ఇంజనీరింగ్ భాగస్వామ్యంలో ఈ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐ టి యస్ అధికారులు, ట్రాయి జాయింట్ అడ్వైజర్ కె.వి సురేష్ బాబు, డైరెక్టర్ డీఓటీ కె మురళి కృష్ణ, ట్రాయి సీనియర్ రిసెర్చ్ ఆఫీసర్ భిక్షం ముఖ్యఅతిథిలు గా పాల్గొన్నారు. ట్రాయ్ జాయింట్ అడ్వైజర్ శ్రీ సురేష్ బాబు కన్స్యూమర్ ఔట్రీచ్ అనే అంశం మీద అవగాహన నిర్వహించారు, తాను 27 సంవత్సరాల పాటు సర్వీసులో వివిధ విభాగాలలో పని చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం భారతదేశం మొబైల్ నెట్వర్క్ నెట్వర్క్ సబ్స్క్రైబ్ చైనా తర్వాత రెండవ స్థానంలో ఉన్న భారతదేశంలో అర్బన్ మరియు రూరల్ సెంటర్లో ఇంకా సబ్ స్క్రిప్షన్ పెంపొందించడానికి చాలా పొటెన్షియల్ ఉందన్నారు. టెలికం మన దేశం యొక్క జీడీపీ కి 6శాతం కాంట్రిబ్యూషన్ చేస్తుందన్నారు. భారతదేశంలో తక్కువ చార్జీలు మరియు జీరో కాల్ రేట్ తో అన్ని మొబైల్ నెట్వర్క్ సేవలు అందిస్తున్నాయి అన్నారు డిజిటల్ ఇండియా ప్రోగ్రాం అనేది ఒక వినూత్నమైన విప్లవాత్మకమైన మార్పు లేని మొబైల్ రంగంలో నెట్వర్క్ రంగంలో తీసుకొచ్చింది అన్నారు. అన్ని రకాల ఆన్లైన్ పేమెంట్, టెలీ మెడిసిన్, వర్క్ ఫ్రొం హొమ్ ఇంకా వివిధ వివిధ రకమైన సదుపాయాలను ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇవ్వడం జరుగుతుందన్నారు. భారత్ బ్రాండ్ ప్రాజెక్ట్ ద్వారా ఇంటర్నెట్ కనెక్టివిటీ అనే ప్రతి గ్రామీణ ప్రదేశానికి అందించాలన్న ఉద్దేశంతో 10 ఎంబీపీఎస స్పీడ్ తో నెట్వర్క్ ఇవ్వాలనే ఈ ప్రోగ్రాం ద్వారా ఇప్పటికీ చాలా విలేజెస్ ని కవర్ చేయడం జరిగిందన్నారు, 2025 కల్లా 22 మిలియన్ జాబ్స్ టెలికాం రంగాల్లో ఇవ్వటానికి అవకాశం ఉందన్నారు ప్రస్తుతం 117 కోట్ల మంది మన దేశంలో మొబైల్‌గా ఉన్నారు, ఇంకా గ్రామీణ ప్రాంతాల్లో విస్తరించడానికి చాలా పొటెన్షియల్ ఉందన్నారు విద్యార్థులు తాము ఉపయోగించే నెట్వర్క్ గురించి ఇంటర్నెట్ స్పీడ్ గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు, ట్రాయ్ అందించే మై స్పీడ్ యాప్ ద్వారా అన్ని విషయాలు తెలుసుకోవచ్చు అన్నారు.

అనంతరం మురళీకృష్ణ, టెలికాం డైరెక్టర్ రీజనల్ ఆఫీస్ హైదరాబాద్ వారు సైబర్ క్రైమ్ మరియు సెక్యూరిటీ మీద అవగాహన కల్పించారు ప్రతిరోజు న్యూస్ లో సైబర్ క్రైమ్ గురించి వింటూనే ఉన్నామన్నారు దానికి మొబైల్ నెట్వర్క్ వినియోగిస్తున్న వారు స్మార్ట్ ఫోన్స్ వినియోగిస్తున్న వారు చాలా జాగ్రత్తగా ఉండాలి అన్నారు తమ మొబైల్ కోడ్స్ సెక్యూరిటీ పాస్వర్డ్ ఎవరికీ రివీల్ చేయవద్దన్నారు వివిధ రకాలైన ఫిషింగ్ యాప్స్ మెయిల్స్ రోడ్ మెసేజెస్ కి రిప్లై ఇవ్వకూడదు అని తెలిపారు ఏ విధముగా సామాన్య ప్రజలు మోసపోతున్నారో ఉదాహరణ లతో వివరించారు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జాన్ బాబు మాట్లాడుతూ ట్రాయ్ వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి తమ కళాశాలలో ఎంచుకున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. టెలికమ్యూనికేషన్ రంగంలో వినూత్న మార్పులు సంభవించేయని ఇప్పుడు జనరేషన్ లో అన్ని సాంకేతిక సదుపాయాలు ఉన్నాయి అన్నారు ముఖ్యంగా టెలికం లో విప్లవాత్మక మార్పులు జరిగాయన్నారు. ప్రపంచ దేశాలలో భారతదేశంలోనే అధికంగా స్మార్ట్ ఫోన్స్ ఉపయోగంలో ఉన్నాయన్నారు 2026 కల్లా 80% ఆఫ్ పాపులేషన్ స్మార్ట్ ఫోన్స్ అనే ఉపయోగించవచ్చు అని లెక్కలు చెబుతున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడెమిక్ డీన్ డాక్టర్ వి చిన్నయ్య, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసరావు ప్లేస్మెంట్ డైరెక్టర్ డాక్టర్ ఆయేషా తరన్నుమ్ వివిధ విభాగాల అధిపతులు స్టాఫ్ మరియు స్టూడెంట్స్ పాల్గొన్నారు.